సాక్షి 24/7 తూర్పుగోదావరి
శుక్రవారం 21-12-2018
EAST GODAVARI
గరిష్ఠం 27.0° / కనిష్ఠం 21.0°

# జేఎన్‌టీయూకేలో జ్ఞానభేరి క్రీడలు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 22వ తేదీన జేఎన్‌టీయూకే క్రీడామైదానంలో నిర్వహించనున్న జ్ఞానభేరి సందర్భంగా జేఎన్‌టీయూకే అనుబంధ కళాశాల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. సూరంపాలెం ఆదిత్య కళాశాల, ప్రగతి ఇంజినీరింగ్, గైట్ కళాశాలల్లో ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించారు. కాకినాడ జేఎన్‌టీయూకే క్రీడామైదానంలో షటిల్, టీటీ పోటీలు నిర్వహించారు. టీటీ మహిళల విభాగంలో జేఎన్‌టీయూకే విజేతగా నిలవగా, రన్నర్‌గా ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల నిలిచింది. టీటీ పురుషుల విభాగంలో జేఎన్‌టీయూకే ప్రథమ స్థానం సాధించగా ఆదిత్య సూరంపాలెం కళాశాల ద్వితీయ స్థానంలో నిలిచింది. షటిల్ బ్యాడ్మింటన్ మహిళల విభాగంలో ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల ప్రథమ స్థానంలో నిలువగా, జేఎన్‌టీయూ కాకినాడ ద్వితీయ స్థానంలో నిలిచింది. షటిల్ బ్యాడ్మింటన్‌లో జేఎన్‌టీయూకే, బీవీసీ ఓడలరేవు,, ఐడియల్, బీవీసీ రాజమహేంద్రవరం కళాశాలలు సెమీ ఫైనల్‌కు చేరాయి. పోటీలను జేఎన్‌టీయూకే స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి డాక్టర్ శ్యామ్‌కుమార్, పీడీ వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.



షటిల్ ఆడుతున్న విద్యార్థులు